## ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 కిలోమీటర్ల వరకు ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ఫ్రీ డెలివరీ చేయాలి

**-ఆర్టిఐ ఆక్టివిస్ట్ సొసైటీ( ఆర్ టి ఐ ఏ ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు డా.,కొర్ర, కిషన్ నాయక్**




**దేవరకొండ ఆగస్టు 19( మహాప్రభ )** కేంద్ర ప్రభుత్వం మరియు చమురు సంస్థల ( ఐ ఓ సి ఎల్ , బిపిసిఎల్ , హెచ్పిసిఎల్ ) నిబంధనల ప్రకారం, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ నుండి 15 కిలోమీటర్ల వ్యాసార్థం ( రేడియస్) వరకు సిలిండర్ ఇంటికి డెలివరీ చేయడానికి ఎలాంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

**ముఖ్యమైన నిబంధనలు:**

**సిలిండర్ బిల్లులోనే డెలివరీ ఛార్జీలు:** ప్రభుత్వం ప్రకటించే ప్రతీ ఎల్పిజి సిలిండర్ అధికారిక బిల్లులోనే (రిటైల్ సెల్లింగ్ ప్రైస్ / ఎం ఆర్ పి ) డెలివరీ ఛార్జీలు కూడా కలిసి ఉంటాయి.

**అదనపు డబ్బులు చట్టవిరుద్ధం:** డెలివరీ బాయ్ ఎలాంటి అదనపు రుసుము లేదా టిప్స్ బలవంతంగా వసూలు చేయడానికి వీల్లేదు.

**15 కి.మీ. దాటిన ప్రాంతాలకు:** గోడౌన్ నుండి 15 కిలోమీటర్ల పరిధి దాటిన ప్రాంతాలకు మాత్రమే చమురు కంపెనీలు నిర్ణయించిన అదనపు రవాణా రుసుము వర్తిస్తుంది. సిలిండర్ అందించే సమయంలో డెలివరీ సిబ్బంది బరువును తనిఖీ చేసి (వెయిట్ చెక్ ), సిల్ సరిగ్గా ఉందో లేదో చూపి అందించాలి. గోడౌన్ వద్ద స్వయంగా తీసుకుంటే రిబేట్: ఒకవేళ వినియోగదారుడే స్వయంగా గోడౌన్ వద్దకు వెళ్లి సిలిండర్ తీసుకుంటే, బిల్లులో చేర్చబడిన డెలివరీ ఛార్జీలను (దాదాపు రూ. 27-30) గ్యాస్ ఏజెన్సీ తిరిగి చెల్లించాలి.

**అదనపు డబ్బులు అడిగితే ఫిర్యాదు చేసే మార్గాలు:**

**టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్:** 1800 233 3555 కి కాల్ చేసి మీ ఏజెన్సీ పేరుతో కంప్లైంట్ నమోదు చేయవచ్చు.

అధికారిక యాప్‌లు: ఇండియన్ ( వన్ కన్స్యూమర్ ), హెచ్ పి. పే, లేదా హలో బిపిసిఎల్ యాప్‌లలోకి వెళ్లి ' గ్రీవెన్స్ / కంప్లైంట్' సెక్షన్‌లో నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

ప్రభుత్వం నిబంధన ప్రకారం 15 కిలోమీటర్ల వరకు ఎల్ పి జి( ఎల్పిజి ) గ్యాస్ సిలిండర్ను ఫ్రీగా డెలివరీ చేయాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.,, కొర్ర. కిషన్ నాయక్ డిమాండ్ చేశారు

## కుర్తివాడ ఇసుకకు వేలం




**పాపన్నపేట, ఆగస్టు 19( మహా ప్రభ )**
ఇది వరకు సీజ్ చేసిన ఇసుకకు ఈ నెల 25 న బహిరంగ వేలం నిర్వహిస్తామని తహశీల్దార్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా 154 ట్రిప్పుల అక్రమ ఇసుకను గత నెల 21 న కుర్తివాడ గ్రామ శివారులో రెవెన్యూ,మైనింగ్,పోలీస్ అధికారులు కలిసి దాడులు నిర్వహించి సీజ్ చేశారు. ఈ వేలం మండల పరిషత్ కార్యాలయ హాల్ లో ఉదయం 11 గంటలకు ఉంటుందని పేర్కొన్నారు.


## బాధిత కుటుంబానికి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ అండ



**పెద్దవంగర, ఆగస్టు 19 (నమస్తే మహాప్రభ):**
అవుతాపురం గ్రామానికి చెందిన చిలుకమారి సత్తయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేసి అండగా నిలిచారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్లు సర్పంచ్ తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### వాలీబాల్ అకాడమీకి పేట్ సంగం విద్యార్థి అర్జున్ ఎంపిక

**-వాలీబాల్ అకాడమీలో చోటు దక్కించుకున్న అర్జున్**



**గాంధారి, ఆగస్టు 19: (మహాప్రభ)**
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ - సిద్దిపేట వాలీబాల్ అకాడమీకి గాంధారి మండల జెడ్పీహెచ్ఎస్ పేట్ సంగం విద్యార్థి బస్సి అర్జున్ ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. జూలైలో జరిగిన ఎంపిక పోటీల్లో అర్జున్, అద్భుత ప్రదర్శనతో ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్షించాడు. వాలీబాల్ క్రీడలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అకాడమీ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. అర్జున్ ఎంపికపై గ్రామ నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఫోటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వం ఆదుకోవాలి..**
**మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్ విజ్ఞప్తి**





**తాడ్వాయి,ఆగస్టు19(మహాప్రభ)**
తాడ్వాయి మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రాఫర్లు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఫోటోగ్రాఫర్లు పరస్పరం స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్ మాట్లాడుతూ.. ఒక ఫోటో వెయ్యి పదాలను పలికిస్తుందని, గడిచిపోయిన కాలాన్ని సజీవంగా ఉంచే శక్తి ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు. కాలం ముందుకు సాగిపోతున్నా.. ఒక ఫోటో ఆ క్షణాన్ని శాశ్వతంగా నిలుపుతుందని పేర్కొన్నారు. 'ఫోటో మాట్లాడదు.. కానీ చరిత్రను చెబుతుంది. కంటితో చూసేది దృశ్యం.. కెమెరాతో బంధించేది అనుభూతి.. మనసులో నిలిచేది జ్ఞాపకం' అని అన్నారు. ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరాతో క్లిక్ చేయడం కాదని, చూసే దృక్కోణం, అనుభవించే భావోద్వేగం, జ్ఞాపకాలను పదిలపరిచే కళ అని వివరించారు.

**ఫోటోగ్రాఫర్లకు సామాజిక భద్రత కల్పించాలి**

రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కృష్ణ చైతన్య గౌడ్ కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరి అందమైన జ్ఞాపకాలను కెమెరాలో బంధించే ఫోటోగ్రాఫర్లు తమ జీవితాల్లో మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోటోగ్రాఫర్లకు సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. వివిధ కార్యక్రమాల కవరేజీ కోసం రాత్రింబవళ్లు హడావుడిగా ప్రయాణించే క్రమంలో పలువురు ఫోటోగ్రాఫర్లు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు ఉచిత జీవిత బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఫోటోగ్రఫీని వృత్తి నైపుణ్యంతో కూడిన కళగా గుర్తించి, ప్రతి ఫోటోగ్రాఫర్‌కు అధికారిక గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. రాత్రి వేళల్లో కార్యక్రమాలకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో పోలీసుల నుంచి ఎదురయ్యే ఇబ్బందులను గుర్తింపు కార్డుల ద్వారా అధిగమించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సరైన జీవనాధారం లేక ఇబ్బందులు పడుతున్న ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్ధిరాములు, మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్, కోశాధికారి ప్రభాకర్, కార్యదర్శి నితిన్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సంజీవులు, ఫోటోగ్రాఫర్లు సాయి, శ్రీకాంత్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ నుంచి కుడి, ఎడమ కాలువలకు ద్వారా సాగునీటి విడుదల

**-రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం -- ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



**దేవరకద్ర ఆగస్టు 19 మహాప్రభ దేవరకద్ర:**
రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువలకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) సాగునీటిని విడుదల చేశారు. ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడం, భూగర్భ జలాలను పెంపొందించడం, బోర్లను రీచార్జ్ చేయడం లక్ష్యంగా తొలి విడత నీటి విడుదల చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కోయిల్ సాగర్ రిజర్వాయర్‌లో 0.9 టీఎంసీల నీటి నిల్వ ఉందని తెలిపారు. ఇందులో 0.6 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం కేటాయించినట్లు చెప్పారు. సాధారణ పరిస్థితుల్లో కాలువలకు సాగునీటిని విడుదల చేయాలంటే రిజర్వాయర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీటి నిల్వ అవసరమని వివరించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేస్తూ చెరువుల నింపుదల, భూగర్భ జలాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీళ్లు వస్తున్నాయనే కారణంతో రైతులు కొత్తగా పంటలు సాగు చేయవద్దని, ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సాగునీటిని పొదుపుగా, పంట అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోయిల్ సాగర్‌కు నీటి లభ్యతను పెంచేందుకు ప్రస్తుతం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మరో వారం రోజుల అనంతరం రిజర్వాయర్‌లో నీటి నిల్వను సమీక్షించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా రైతులకు సాధ్యమైనంత మేర సాగునీరు అందించేలా తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చెరువుల నింపుదల, భూగర్భ జలాల పెంపు, తాగునీటి అవసరాలు, సాగునీటి అవసరాల మధ్య సమతుల్యత పాటిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**లాల్‌కోటలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్**

అనంతరం చిన్నచింతకుంట మండలం లాల్‌కోట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. నూతన గృహంలో గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావడం ఆనందంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు.

## క్రీడలకు చేయూత.. విద్యార్థులకు లైన్స్ క్లబ్ సేవ తరణి అండ





**పెద్దవంగర, ఆగస్టు 19 (మహాప్రభ)**
విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పించేందుకు లైన్స్ క్లబ్ సేవ తరణి ముందుకు వచ్చింది. మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోవిద్యార్థులకు వాలీబాల్ కిట్‌తో పాటు షటిల్ నెట్‌ను క్లబ్ సభ్యులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమష్టితత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు తెలిపారు. పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు లైన్స్ క్లబ్ సేవ తరణి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక దేవి ఉమా వాణి శారద తదితరులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న లైన్స్ క్లబ్ సేవ తరణి సభ్యులను పలువురు అభినందించారు.

## ప్రభుత్వ విద్యపై నమ్మకం చాటిన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్

**-తాను బోధిస్తూ... తన పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివిస్తూ**

**-ప్రైవేట్ వైపు పరుగులు తీస్తున్న ఈ రోజుల్లో ఆదర్శంగా నిలిచిన జెడ్పీహెచ్ఎస్ పేట్ సంగం పీఈటీబి**




**గాంధారి ఆగస్టు 19 (మహాప్రభ)**
నేటి రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రుల మధ్య, ప్రభుత్వ విద్యపై పూర్తి నమ్మకంతో తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు జెడ్పీహెచ్ఎస్ పేట్ సంగం వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్. ఆయన విధులు నిర్వర్తిస్తున్న అదే పాఠశాలలో కుమార్తె సాయి నివియ రాథోడ్‌ను 6వ తరగతిలో చేర్పించారు. మరో కుమార్తె సాయి చెల్సియా రాథోడ్‌ను హైదరాబాద్ హకీంపేటలోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్లో చదివిస్తున్నారు.

**"మాటల్లో కాదు... ఆచరణలో చూపాలి"**

ఈ సందర్భంగా లక్ష్మణ్ రాథోడ్ మాట్లాడుతూ.. "నేను ఏ పాఠశాలలో పిల్లలకు బోధిస్తున్నానో, అదే పాఠశాలపై నా పిల్లల భవిష్యత్తును నమ్మి అప్పగించాను. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య, క్రీడలకు అవకాశాలు ఉన్నాయి. హోదా కోసం ప్రైవేట్ వైపు పరుగులు తీయలేదు" అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లక్ష్మణ్ రాథోడ్ నిర్ణయం ఇతర తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలుస్తోంది.

# చరిత్రను కళ్లముందు నిలిపే కళకు సెల్యూట్

**- దేవరకద్రలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం**





**దేవరకద్ర: ఆగస్టు 19 మహాప్రభ**
ఒక్క ఫొటో... వేల మాటలకు సమానం. కాలం కదిలిపోయినా, జ్ఞాపకాలు చెదిరిపోయినా, ఒక ఛాయాచిత్రం ఆ క్షణాన్ని శాశ్వతంగా మన కళ్లముందు నిలుపుతుంది. అలాంటి అపూర్వమైన ఫోటోగ్రఫీ కళకు అంకితమైన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని దేవరకద్రలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి ఫోటోగ్రఫీ చరిత్రలో చిరస్మరణీయుడైన లూయిస్ డాగ్యూర్ (రాశీబఅం ఋష్ట్రబవతీతీవ) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు.
ఒక కెమెరా... ప్రపంచాన్ని మార్చిన ఆవిష్కరణ ఫోటోగ్రఫీ చరిత్ర అనేది కేవలం కెమెరా చరిత్ర కాదు. మనిషి తన జ్ఞాపకాలను కాలంతో పోరాడిస్తూ నిలుపుకోవాలన్న తపనకు అది ప్రతిరూపం. 19వ శతాబ్దంలో ఫ్రెంచ్ కళాకారుడు, ఆవిష్కర్త లూయిస్ డాగ్యూర్ అభివృద్ధి చేసిన డాగ్యూరియోటైప్ ప్రక్రియ ఫోటోగ్రఫీ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలిచింది. 1839లో ఈ ప్రక్రియ ప్రపంచానికి పరిచయం కావడంతో ఒక క్షణాన్ని కాంతి, నీడల రూపంలో శాశ్వతంగా బంధించే కొత్త యుగానికి నాంది పలికింది. అప్పటి నుంచి ఫోటోగ్రఫీ ఎన్నో దశలను దాటింది.
భారీ కెమెరాల నుంచి చిన్న కెమెరాల వరకు... ఫిల్మ్ నుంచి డిజిటల్ వరకు... ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ కెమెరా వరకు ఫోటోగ్రఫీ ప్రయాణం అద్భుతంగా సాగింది.
ఫొటో అంటే జ్ఞాపకం... ఫోటోగ్రాఫర్ అంటే చరిత్రకు సాక్షి
ఒక ఫొటోగ్రాఫర్ కేవలం ఒక దృశ్యాన్ని చిత్రీకరించడు. ఆ క్షణంలోని భావాన్ని, సమాజంలోని మార్పును, మనిషి జీవితంలోని మధుర జ్ఞాపకాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తాడు. పుట్టినరోజు నుంచి పెళ్లి వరకు... పండుగ నుంచి పోరాటం వరకు... ప్రకృతి అందాల నుంచి చారిత్రక ఘట్టాల వరకు... మన జీవితంలోని ప్రతి ముఖ్యమైన సందర్భానికి ఫోటోగ్రఫీ ఒక మౌన సాక్షిగా నిలుస్తోంది.
కళ్లు చూసిన దృశ్యాన్ని కెమెరా బంధిస్తుంది... కానీ హృదయం చూసిన భావాన్ని ఫోటోగ్రాఫర్ మాత్రమే బంధించగలడు.
దేవరకద్రలో నిర్వహించిన ఈ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమం ఫోటోగ్రఫీ రంగానికి సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ గౌరవాన్ని చాటడంతో పాటు, ఈ అద్భుతమైన కళ వెనుక ఉన్న చరిత్రను మరోసారి గుర్తుచేసింది.
కాలం మారుతుంది... మనుషులు మారుతారు... సాంకేతికత మారుతుంది.
కానీ ఒక మంచి ఫొటో మాత్రం --- ఒక క్షణాన్ని శాశ్వతంగా మార్చేస్తుంది.
అందుకే ఫోటోగ్రఫీ కేవలం చిత్రమే కాదు... అది కాలానికి కట్టిన జ్ఞాపకాల వంతెన. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు దేవరకద్ర మండల ఫోటోగ్రఫీ యూనియన్ ప్రెసిడెంట్ కుద్బుద్దిన్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్ కోశాధికారి శేఖర్ రెడ్డి కుటుంబం భరోసా ఇంచార్జ్ కే నారాయణ యూనియన్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ రవీందర్ రెడ్డి బుచ్చన్న ఫయాజ్ మండల యూనియన్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనం

**-ఫోటోగ్రాఫర్ల సంక్షేమే లక్ష్యం: జెండా ఆవిష్కరణ, పండ్లు పంపిణీ**
**-ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు**




**గాంధారి ఆగస్ట్ 19 (మహాప్రభ)**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధారి మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధి, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని సభ్యులు పిలుపునిచ్చారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, సిబ్బందికి పండ్ల పంపిణీ చేశారు. ఫోటోగ్రఫీతో పాటు సామాజిక సేవలోనూ ముందుండాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు ప్రభు, జిల్లా జాయింట్ సెక్రెటరీ సతీష్ రావు, మండల ప్రెసిడెంట్ అను, సెక్రెటరీ శేఖర్, క్యాషియర్ సాయికుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పోశెట్టి, రాము, సంతు, సురేష్, వెంకట్, నవీన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 తండాల ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా ఉమ్మడి తీజ్ పండుగ



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 19 (మహా ప్రభ)**
ముదిగొండ మరియు కొండ భీమనపల్లి గ్రామ పంచాయతీలోని 24 తండాల ప్రజలు ఉమ్మడి తీజ్ పండుగలో భాగంగా సధర్ నాయక్ గోపి నాయక్ కార్ భారీ శ్రీను నాయక్ డవ్ చందర్ నాయక్ మన్యి నాయక్ పూజారి మోతిలాల్ నాయక్ ఆన్య బావోజీ యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ చౌహాన్ నరసింహ్మ నాయక్ పంచి నాయక్ సర్యి నాయక్ మన సంకృతి డ్రెస్సులో ఆడపడుచులు మరియు మొలకల పండుగ సీతల తల్లిని మొదటి రోజు దర్శించుకోవడం జరిగింది మరియు బంజారా పెద్దలు ఆధ్వర్యములో సీతలా పండుగ సంభరాలు.

# దేవరకొండ9 వార్డ్ కౌన్సిలర్ డ్రైనేజీ మరుమతులను పరిశీలిస్తున్న కౌన్సిలర్.



**దేవరకొండ డివిజన్ ఆగస్ట్ 19 (మహాప్రభ)**
దేవరకొండ 9 వ వార్డు హనుమాన్ నగర్ కౌన్సిలర్ ముత్యాల రవికుమార్ ఆధ్వర్యంలో డ్రైనేజీలు మరమ్మత్ పనులను పరిశీలించారు కౌన్సిలర్ ముత్యాల రవికుమార్ యాదవ్ నేరుగా 9వ వార్డు ప్రజలతో పరిశీలిస్తూ మరియు మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు గుండాల వెంకట్ యాదవ్, ఉన్నారు.


# భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి 9వ వార్షికోత్సవ వేడుకలు





**-ఘనంగా శిలా ధ్వజస్తంభ ప్రతిష్ఠ**
**-- శివపార్వతుల కల్యాణ మహోత్సవం**

**దేవరకద్ర: ఆగస్టు 19 మహాప్రభ** దేవరకద్ర పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శిలా ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంతో పాటు శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన పవిత్ర కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి. ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర వార్షికోత్సవ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి జి. కవితమ్మ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే దేవరకద్ర మున్సిపల్ చైర్‌పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.
వార్షికోత్సవ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, మహిళలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎటుచూసినా భక్తి భావం వెల్లివిరియడంతో దేవాలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు దేవరకద్ర ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం వెల్లివిరియాలని ప్రార్థించారు. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి 9వ వార్షికోత్సవ వేడుకలు భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచాయి. దేవస్థాన చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి జిల్లా బిహెచ్పి మాజీ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి యువజన సంఘం అధ్యక్షులు దోమ హరికాంత్ ఆకుతోట ఆనంద్ పూజలో పాల్గొన్నారు

# దేవరకద్రలో నూతన సిఎస్సీ కేంద్రం ప్రారంభం

**ప్రజలకు మరింత చేరువగా డిజిటల్, ప్రభుత్వ సేవలు -- సిరువాటి జంగం రవి**




**దేవరకద్ర: ఆగస్టు 19 మహాప్రభ**
దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్) షాప్‌ను బిజెహెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సిరువాటి జంగం రవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్సీ కేంద్రం నిర్వాహకులు సిరిగిరి పరుశురాం, విజయలక్ష్మికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జంగం రవి మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు అవసరమైన వివిధ డిజిటల్ సేవలు, ప్రభుత్వ సేవలు ఒకే చోట సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో సిఎస్సీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అనేక సేవలను సులభంగా పొందేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
నూతనంగా ప్రారంభమైన సిఎస్సీ కేంద్రం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు నాణ్యమైన రీతిలో అందించి, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో సిరిగిరి వెంకటేష్, సిరిగిరి మహేందర్, సిరువాటి వెంకట్ రాములు స్వామి, డీజే చందు, నవీన్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,: ఆగస్ట్ 19 (మహాప్రభ)**
ఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న స్వయంభు హనుమాన్ పాద మందిర నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ బుజ్జి,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,నాయకులు అభిషేక్ శెట్కార్,ర్యాకల గోపాల్,అంబదాస్,ముజమ్మిల్,రవి తదితరులు ఉన్నారు.

# శుభ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ : ఆగస్ట్ 19 (మహాప్రభ)**
పెద్దశంకరంపేట్,నారాయణఖేడ్ మండలాలలో బుధవారం జరిగిన పలు శుభ కార్యక్రమాలలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.మున్సిపాలిటీకి చెందిన పరమహంస రాజప్ప కుమారుని,పెద్దశంకరంపేట్ మండలం జూకల్ గ్రామానికి చెందిన దుర్గారెడ్డి మనుమని వివాహానికి,ఖేడ్ పట్టణానికి చెందిన నరేష్ యాదవ్ నూతన గృహప్రవేశానికి,నిజాంపేట్ మండలం జంబికుంటకు చెందిన మామిడి మహేష్ కుమారుని నామకరనోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆయా కార్యక్రమాలలో ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ బుజ్జి,మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్,నజీబ్,అభిషేక్ శెట్కార్,ముజమ్మిల్, అంబదాస్,ర్యాకల గోపాల్,మచ్చేందర్, సాయిలు,సత్యనారాయణ,సురేష్ గౌడ్,సామెల్,చాంద్ పాష,అశోక్, సాయిబాబా,రతన్, విట్టల్,సంజీవ్ రెడ్డి, నవాజ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,మామిడి సాయులు, నర్సింహారెడ్డి, వెంకటేశం తదితరులు ఉన్నారు.

